www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 11 ఏప్రిల్ 2023

రాజానగరం స్టేషన్‌లో ఐజి తనిఖీ

ప్రజాశక్తి-రాజానగరం

రాజానగరం పోలీసు స్టేషన్‌ను ఏలూరు రేంజ్ ఐజి జి.పాలరాజు సోమవారం తనిఖీ చేశారు. స్టేషన్ పని తీరు, మిస్సింగ్ కేసుల దర్యాప్తు, ఎస్‌సి, ఎస్‌టి కేసుల దర్యాప్తు గురించి అడిగి తెలుసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్, ప్రజా సమస్యల పరిష్కారం, పిటిషన్ మేనేజ్మెంట్, డయల్ 100 కాల్స్‌పై పోలీసుల స్పందించిన పలు అంశాలపై జిల్లా ఎస్‌పి సిహెచ్.సుధీర్ కుమార్ రెడ్డితో చర్చించారు. అనంతరం గ్రామ మహిళా కార్యదర్శులకు దిశా నిర్దేశం చేశారు. స్టేషన్ కాంపౌండ్‌లో మొక్క నాటారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఐజి

భారీగా పెరిగిన నిమ్మ ధర..

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఒక వైపు వేసవి సీజన్, మరో వైపు కాపు తగ్గిన దిగుబడి కారణంగా నిమ్మ ధర భారీగా పెరిగింది. ప్రస్తుతం 50 కిలోల బస్తాకు రూ.2300 నుంచి రూ.2500వరకు ధర పలుకుతోంది. తూర్పు గోదావరి జిల్లాలో సోమవారం రూ.2600 ధర పలకగా, ద్వారకాతిరుమల మార్కెట్లో గత వారం వరకు రూ.2300 వరకు ధర లభించింది. జిల్లాలో పండించి నిమ్మకాయలు గోపాలపురం, ద్వారకాతిరుమల, రాజమహేంద్రవరంలోని మార్కెట్ల ద్వారా ఎగుమతులు జరుగుతుంటాయి. రాంచీ, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి వ్యాపారులు ఇక్కడ నిమ్మకాయలు కొనుగోలు చేసేందుక ఆసక్తి చూపిస్తున్నారు. రెండు నెలల క్రితం వరకు కిలో నిమ్మ ధర రూ.10 నుంచి రూ.15 వరకు ఉండగా, ప్రస్తుతం ఏకంగా కిలో నిమ్మ ధర రూ.50 నుంచి రూ.60 వరకు పలికింది. దీంతో వ్యాపారులకు లాభసాటి వ్యాపారంగా మారింది. మరో వైపు రైతులలోనూ ఆనందం వ్యక్తమవుతోంది. సరుకు ఎక్కువగా మార్కెట్‌కు తీసుకొచ్చిన రోజు ధరలు ఇవ్వటం లేదని రైతులు వాపోతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవటంతో దళారులకు మరింత లాభం చేకూరుతోంది. మరో వైపు బహిరంగ మార్కెట్లో నిమ్మ కాయ ధర రూ.5కు చేరటంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు.

దిగుబడి తగ్గడంతో రైతులకు నష్టాలు

రెండేళ్లుగా ధరలు లేక రైతులు నష్టపోయారు. ప్రస్తుతం ధర బాగానే ఉన్నా దిగుబడి లేదు. ఎకరానికి 100 బస్తాల దిగుబడి రావాల్సి ఉండగా, ప్రస్తుతం 50 బస్తాల దిగుబడి వస్తోంది. మార్కెట్లో 25 కిలోల బస్తా రూ.2600 వరకు ధర పలుకుతోంది. గతంలో కురిసిన వర్షాలకు నిమ్మ తోటల్లో పూత రాలి దిగుబడి గణనీయంగా తగ్గింది.

-సుంకర రాముడు, రాజానగరం.

నిమ్మకు మార్కెట్లలో మంచి ధర

జిల్లాకు ఎగువ రాష్ట్రాల్లో నిమ్మకు మంచి డిమాండ్ ఉంది. ద్వారకా తిరుమల మార్కెట్లో ప్రస్తుతం కిలో ధర రూ.45 నుంచి రూ.50 ఉంది. గతేడాదితో పోలిస్తే అధికమే. గోపాలపురం మార్కెట్లో ఆటోమెటిక్ గ్రేడింగ్ మిషన్ అందుబాటులోకి తెచ్చాము. రైతులు సద్వినియోగంచేసుకోవాలి.

ఎం.సునీల్ వినయ్, మార్కెటింగ్ శాఖ జిల్లా ఎడి.

జిల్లాలో 7 వేల ఎకరాల్లో నిమ్మసాగు

తూర్పు గోదావరి జిల్లాలో రాజానగరం, సీతానగరం, కోరుకొండ, నల్లజర్ల తదితర మండలాల్లో 7 వేల ఎకరాల్లో నిమ్మసాగు జరుగుతోంది. గతేడాది అధిక వర్షాలు ఉండడంతో పూత రాలి ప్రస్తుత సీజన్‌లో నిమ్మ దిగుబడి తగ్గింది. ఎకరాకు 100 బస్తాల రావాల్సి ఉండగా కేవలం 50 బస్తాలకు మించే అవకాశం కనిపించడం లేదు. ఆకాల వర్షాలకు నిమ్మతోటల్లో పూత పూర్తిగా రాలిపోగా, రైతులు పూర్తిగా నష్టపోయారు. సీజన్లతో సంబంధం లేకుండా ఏడాదిపాటు నిమ్మ కాయల దిగుబడి వస్తుంది. ఏదో ఒక సందర్భంలో మాత్రమే ధర ఉంటోంది. గతేడాది అధిక వర్షాలు ఉండడంతో పూత రాలి ప్రస్తుత సీజన్‌లో నిమ్మ దిగుబడి తగ్గింది. మార్కెట్లో ధర ఉన్నప్పటికీ దిగుబడి అంతంత మాత్రమే. దీంతో ప్రస్తుతం ఉన్న పూతను, పిందెను కాపాడుకునేందుకు రైతులు చెట్లకు పోషకాలు అందించే పనిలో ఉన్నారు. నాణ్యమైన కాయలకు అధికంగా ధర వస్తుండడంతో తోటల సస్యరక్షణపై రైతులు దృష్టి సారిస్తున్నారు. గత డిసెంబరుతో పాటు జనవరి నెలలో కురిసిన వర్షాలకు నిమ్మతోటల్లో పూత పూర్తిగా రాలిపోగా, రెండేళ్లుగా నిమ్మకు ధర లేక రైతులు నష్టపోయారు.

దళారులకు లాభాల పంట

నిమ్మసాగు దళారులకు లాభాల పంటలా మారింది. ఏడాదంతా చెట్టను కంటికి రెప్పలా పోషించిన రైతులకు లభించే ఆదాయం నామమాత్రమే. కరోనా తీవ్రతతో రెండేళ్లుగా వ్యవసాయరంగం ఆటుపోట్లను ఎదుర్కొంది. ప్రధానంగా నిమ్మ రైతులు భారీగా నష్టపోయారు. బత్తాయి మాదిరిగా నిమ్మ రైతులు సైతం దిగుబడిని ఊరూరా తిరిగి కిలోల చొప్పున విక్రయించారు. కొనుగోలు చేసే వారు లేక నష్టపోయేవారు. కరోనా పూర్తిగా తగ్గడంతో ప్రస్తుతం నిమ్మకు డిమాండ్ పెరిగింది. దిగుబడి మాత్రం తగ్గడంతో పెట్టుబడులు మిగులుతుండడంతో రైతులకు కొంత లాభం వస్తోంది. ఇక దళారుల పంట పండుతోంది. రైతుల దగ్గర నుంచి నిమ్మకాయలను కొనుగోలు చేస్తున్న దళారులు అంతకు రెట్టింపు ధరకు మార్కెట్లో విక్రయిస్తున్నారు. తాజాగా రాజమహేంద్రవరం పట్టణంలో రూ.5కు ఒక నిమ్మకాయను వ్యాపారులు విక్రయించారు. వేసవిలో నిమ్మ వినియోగం అధికంగా ఉంటుంది. వేసవిలో నిమ్మ ధర భారీగా పెరగడంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. అధిక ధరలు వెచ్చించలేక ఇబ్బందులు పడుతున్నారు.

సిఎం పర్యటనలో సమన్వయం అవసరం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఏప్రిల్ 14న చేపట్టిన పర్యటన విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ కె.మాధవీలత స్పష్టం చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో సిఎం పర్యటనపై జెసి ఎన్.తేజ్ భరత్, కమిషనర్ కె.దినేష్ కుమార్, డిఆర్ఒ జి.నరసింహంతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, జిల్లా ఏర్పాటు చేసిన తరువాత ముఖ్యమంత్రి జిల్లాకు రావడం ఏడోసారి అన్నారు. జిల్లా అధికారులతో సమన్వయం చేసుకోవడం ద్వారా ఆయా పర్యటనలను విజయవంతం చేశామన్నారు. ఏప్రిల్ 14న జరుపుతున్న వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని అదే తరహాలో విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు క్రమ పద్ధతిలో సకాలంలో చేరవ చెయ్యడంలో వాలంటీర్ల పాత్ర ప్రధానమైనదన్నారు. అటువంటి వాలంటీర్ సేవలకు గుర్తింపుగా వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. వేసవి దృష్ట్యా తగిన మెడికల్ క్యాంపులు, అత్యవసర మందులు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులు తగిన వాహనాలు సిద్ధం చేసుకొని ఆయా మండలాలకు ముందస్తుగా రూట్ మ్యాప్ మేరకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జెసి ఎన్.తేజ్ భరత్ నియోజక వర్గాల వారీగా కావలసిన వాహనాల వివరాలపై సమీక్ష నిర్వహించామన్నారు. ఆయా నియోజకవర్గాల వారీగా స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేశారు. సిఎం పర్యటన సందర్భంగా ఏర్పాటు చేస్తున్న రోడ్ షో కు ఎటువంటి ఆటంకం కలుగకుండా ముందస్తుగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని స్పష్టం చేశారు. మున్సిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ సిఎం బహిరంగ సభకు హాజరు కానున్న స్వయం సహాయక సంఘాలు, వాలంటీర్లతో సమన్వయం సాధించడం ముఖ్యం అన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డిఒలు ఎస్.మల్లి బాబు, ఎ.చైత్రవర్షిణి, డిఎంహెచ్‌ఒ డాక్టర్ ఎం.సనత్ కుమారి, సిపిఒ కె.ప్రకాష్‌రావు,

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ మాధవీలత

మంత్రి రాజాను కలిసిన నర్సరీ రైతులు

ప్రజాశక్తి-కడియం

మంత్రి దాడిశెట్టి రాజాను కడియం నర్సరీ రైతులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి మొక్కను అందజేశారు. కడియం నర్సరీ అసోసియేషన్ అధ్యక్షులుగా సుదీర్ఘ కాలం పని చేసిన తాడాల వీరాస్వామి విగ్రహావిష్కరణకు ఈ నెల 26న జరగనుందని, ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు మంత్రిని ఆహ్వానించారు. మంత్రిని కలిసిన వారిలో తాడాల చక్రవర్తి, కొత్తపల్లి శివాజీ, తాడాల నాగేశ్వరరావు, రవికుమార్, రఘురాం, జగదీష్, రత్నం బాబులు, శ్రీను, విజయ్, నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, తామెళ్ల ప్రసాద్, చిక్కాల ఏడుకొండలు ఉన్నారు.

మంత్రి రాజాను కలిసిన నర్సరీ రైతులు

ఆరోగ్య కేంద్రంలో కోవిడ్ మాక్ డ్రిల్

ప్రజాశక్తి-గోపాలపురం

పెరుగుతున్న వైరస్ ముప్పును దష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ శోభారాణి, చైతన్య రాజు సూచించారు. సోమవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో కరోనాను ఎదుర్కొనేందుకు మాక్ డ్రిల్ నిర్వహించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో కరోనా పేషెంట్లకు 20 ఆక్సిజన్ పడకలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కరోనా టెస్టులు చేసేందుకు అన్ని ఏర్పాట్లూ చేస్తున్నట్లు తెలిపారు. కరోనాను ఎదుర్కొనేందుకు ముందస్తుగా అప్రమత్తమై మాక్ డ్రిల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముందస్తుగా ఎటువంటి చర్యలు చేపట్టాలనే దానిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ మాస్క్ వాడాలని, భౌతిక దూరం పాటిస్తూ, చేతులు పరిశుభ్రపరచుకోవాలన్నారు. పాఠశాలలకు పంపించు పిల్లలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.

కోవిడ్ మాక్ డ్రిల్ చేస్తున్న వైద్యులు

పలుచోట్ల 'మా నమ్మకం నువ్వే జగనన్న'

మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో సోమవారం పలుచోట్ల ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

తాళ్లపూడి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నియమించిన గృహ సారథులతో కలిసి వాలంటీర్లు ప్రతి వ్యక్తి నుంచి ప్రభుత్వ పాలనపై అభిప్రాయ సేకరణ చేయాలని రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గృహ సారథులకు మండలంలోని తాళ్లపూడి, మలకపల్లిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మంత్రి వనిత మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందించడానికి వాలంటీర్లకు అధిక ప్రాధాన్యత కల్పించిందన్నారు. అనంతరం జగనన్న కిట్లను మంత్రి వనిత వాలంటీర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, ఎఎంసి చైర్మన్ వి.శ్రీను, లీగల్ సెల్ నాయకులు గూడా విజయరాజు, మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, సర్పంచుల ఛాంబర్ అధ్యక్షుడు కొమ్మిరెడ్డి పరశురామారావు, సర్పంచులు నక్కా అనురాధ, నామా గోపాలం, డాక్టర్ గంటి రాంబాబు, నాయకులు నక్కా చిట్టిబాబు, యాళ్ల బాబూరావు పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** నాలుగేళ్ల పాలనలో అభివద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో సిఎం వైఎస్.జగన్‌కు మరోసారి అవకాశం ఇవ్వాలని ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి అన్నారు. పాలంగి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలోకన్వీనర్లు, గహసారథులతో కలిసి ఆమె ఇంటింటికీ వెళ్లి పథకాల గురించి వివరించారు. నాయకులు పాలాటి శరత్, అభిమానులు పాల్గొన్నారు. **చాగల్లులో** ఎంపిపి మట్టా వీరాస్వామి గహసారథులు, వాలంటీర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వైసిపి మండల అధ్యక్షుడు డాక్టర్ చేలంకుల దుర్గామల్లేశ్వరావు పాల్గొన్నారు.

తాళ్లపూడిలో కిట్లు పంపిణీ చేస్తున్న మంత్రి వనిత

ధాన్యం కొనుగోలుకు శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రబీ ధాన్యం సేకరణపై క్షేత్ర స్థాయి సిబ్బందికి సాంకేతిక పరమైన శిక్షణా తరగతులను మంగళవారం నుంచి నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఆనం కళా కేంద్రంలో మంగళవారం ఉదయం 10.30 గంటల నుంచి మ.1.00 గంటవరకు రాజమండ్రి డివిజన్ పరిధిలోని, మ.2.30. నుంచి సా 5.00 వరకు కొవ్వూరు డివిజన్ పరిధిలోని సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, సాంకేతిక సిబ్బంది, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, ఇతర సిబ్బందికి రబీ సేకరణపై పూర్తి స్థాయి అవగాహన కల్పిస్తామన్నారు. సహాయ పౌర సరఫరాల అధికారి, సిఎస్‌డిటి, కస్టోడియన్ అధికారి, గ్రామ రెవెన్యూ అధికారులు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల, గ్రామ వ్యవసాయ అధికారులు, సిబ్బందితో పాటుగా అనుబంధ సిబ్బందికి శిక్షణ ఇస్తామన్నారు.

కార్టూ'నిజం'



అలా అని ప్రశ్నిస్తే.. థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారురా బాబూ..!!

అర్జీలను వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీదారులను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను పూర్తి స్థాయిలో వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా డాక్టర్ కె.మాధవీలత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ మాధవీలత, జెసి తేజ్ భరత్‌తో కలిసి ప్రజల నుంచి 164 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా స్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి శాఖకు సంబంధించిన జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారుల వారి పరిధిలోని అర్జీలను వేగవతంగా పరిష్కరించాలన్నారు. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్‌ఎల్‌ఎ, రీ-ఓపెన్ లేకుండా అర్జీదారుడు సంతప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జగనన్నకు చెబుతాం దరఖాస్తులపై పూర్తి స్థాయిలో పరిష్కరించాలన్నారు. ఎపి సేవ పోర్టల్లో ఉన్న పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. 14న సిఎం పర్యటన దృష్ట్యా అధికారులు సమన్వయంతో తప్పిదాలకు తావులేకుండా ఉండాలన్నారు.

నిర్మాణాలను తొలగిస్తున్న సిబ్బంది

అనుమతుల్లేని నిర్మాణాల తొలగింపు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం నగరంలోని రద్దీ ప్రాంతాలైన దానవాయిపేట, ప్రకాష్ నగర్‌లో అనుమతుల్లేని నిర్మాణాలను తొలగిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్స్‌లో సెల్లార్స్, స్టిల్టు ఫ్లోర్స్‌లో పార్కింగ్‌కు అనుమతి పొంది అందుకు భిన్నముగా ల్యాబ్స్, రిసెప్షన్ కౌంటర్స్, వెయిటింగ్ ఏరియా, రూమ్స్ నిర్మించడం వల్ల రోడ్ల పైన పార్కింగ్, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడి ప్రజల రాకపోకలకు అసౌకర్యం కలుగుతోందన్నారు. దానవాయిపేట, ప్రకాష్ నగర్‌లోని కమలాకర్ ఆసుపత్రి పార్కింగ్ ఫ్లోర్, జుపిటర్ హాస్పిటల్‌లో నిర్మాణాలను తొలగించినట్టు తెలిపారు.

లబ్ధిదారులకు యంత్రాల పంపిణీ

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలో వైఎస్ఆర్ యంత్ర సేవ పథకం భాగంగా పలువురు లబ్ధిదారులకు యంత్రాలు అందజేసినట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి కె.వేణుగోపాలకష్ణ తెలిపారు. ఊనగట్ల, చాగల్లు, నేలటూరు, చిక్కాలపాలెం ఆర్‌బికె కేంద్రాల్లో 4 కస్టమ్ హైరింగ్ సెంటర్స్‌కు సంబంధించి నాలుగు ట్రాక్టర్స్ అందించామన్నారు. రూ.60 లక్షల విలువైన వీటిలో రూ.26 లక్షల రాయితీ ఉన్నట్టు తెలిపారు.

అన్నదాన సత్రం కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున కరికాల భక్త అన్నదాన సత్రం కార్యవర్గ సభ్యులకు పలువురు సోమవారం అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల కరికాల భక్తుల సమావేశం శ్రీశైలంలో జరిగినట్టు తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన సంగడి సత్యనారాయణ అధ్యక్షునిగా, ఉపాధ్యక్ష, కార్యదర్శి, సభ్యులుగా ఎన్నికైన వారిని అభినందించారు.

చాగల్లులో వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-చాగల్లు

వాహనాల ప్రమాదాలను తగ్గించాలనే ఉద్దేశంతో తనిఖీలు నిర్వహిస్తున్నట్టు ఎస్‌ఐ సిహెచ్‌వి.రమేష్ తెలిపారు. వాహనాలను నడిపే వ్యక్తులు సరైన రికార్డ్స్ మెయింటైన్ చేయాలని సూచించారు. రికార్డ్స్ లేకుండా వాహనాలు నడిపితే వారికి జరిమానాలు విధిస్తామన్నారు. ప్రజలందరూ పోలీసులకు సహకరిస్తూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో సహకరించాల కోరారు.

మదీనా మసీదులో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్థానిక దానవాయిపేట మదీనా మసీదులో మైనారిటీ నాయకులు మహబూబ్ జానీ ఆధ్వర్యంలో సోమవారం ఇఫ్తార్ విందు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కష్ణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆదిరెడ్డి వాసు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ హాజరయ్యారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులతో గన్ని ఇఫ్తార్ విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొరిమిల్లి విజయశేఖర్, రెడ్డి మణి, మజ్జి రాంబాబు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలపై టిడిపి ధర్నాలు

ప్రజలు, రైతులపై విద్యుత్ శాఖ వేసిన అదనపు ఛార్జీల భారాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ టిడిపి ఆధ్వర్యాన సోమవారం పలుచోట్ల ఆందోళనలు చేపట్టారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

చాగల్లు ట్రాన్స్కో కార్యాలయం వద్ద ధర్నా చేశారు. టిడిపి నాయకులు దొంగ రామకష్ణ, నాదల శ్రీరామచౌదరి, బొల్లిన శివనాగేంద్ర మాట్లాడారు. **తాళ్లపూడిలో** అన్నదేవరపేట, ప్రక్కిలంక, మలకపల్లి సబ్ స్టేషన్‌ల వద్ద ధర్నా నిర్వహించారు. నామన పరమేశ్వరరావు, ఇల్లూరి బాబ్జి, కొటారు వెంకట్రావు, కైగాల శ్రీను, తిగిరిపల్లి గోపి, మైగాపుల సంపత్ పాల్గొన్నారు. **కొవ్వూరులో** సబ్ స్టేషన్ వద్ద ఎడిఇ అచ్యుతాచారికి వినతిపత్రం ఇచ్చారు. కంఠమని రామకృష్ణ, జొన్నలగడ్డ వెంకటసుబ్బయ్య చౌదరి, దాయన రామకృష్ణ, చిన్ని, సూర్యదేవర రంజిత్, వట్టికూటి వెంకటేశ్వరరావు, పోట్రు శ్రీను, యనమదల సుబ్రహ్మణ్యం, గారపాటి శ్రీదేవి, గెల్లా సురేష్ పాల్గొన్నారు. **రాజానగరంలో** మాజీ ఎంఎల్‌ఎ పెందుర్తి వెంకటేష్ ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా చేశారు. బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. **గోపాలపురం** సబ్‌స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. శ్రీధర్, మద్దిపాటి రమేష్, దుగ్గిరాల రాంబాబు, జ్యేష్ఠ శ్రీనివాసరావు, చాపల రవి, తానేటి రాఘవులు పాల్గొన్నారు.

తాళ్లపూడిలో..

రాజానగరంలో..

పొగాకు గిట్టుబాటు ధర పెంచాలి

ప్రజాశక్తి-తాళ్లపూడి

పొగాకు పంటకు ప్రభుత్వం ఇస్తున్న గిట్టుబాటు ధర రూ.2,250కు పెంచేలా చర్యలు తీసుకోవాలని పలువురు పొగాకు రైతులు అధికారులను కోరారు. మండలంలోని నల్లిమిల్లిపాడులో రైతులు కసింశెట్టి సతీష్, చెరుకూరి నాగేంద్రలకు చెందిన పొగాకు పంటలో సోమవారం అధికారులు పంట కోత ప్రయోగం నిర్వహించారు. సరాసరి ఎకరానికి 7 టన్నుల పొగాకు దిగుబడి వచ్చినట్టు గుర్తించినట్టు గణాంక అధికారి జోడాల వెంకటేశ్వరరావు తెలిపారు. పొగాకు క్యూరింగ్ అనంతరం బేళ్లుగా తయారయ్యి గోపాలపురం, దేవరపల్లిలోని వేలం కేంద్రాలకు తరలి వెళుతుందని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుగుడుమెట్ట వ్యవసాయ సహాయకురాలు మహేశ్వరి ఆ ప్రాంత రైతులు కార్మికులు పాల్గొన్నారు.

నాగరాజు కుటుంబానికి వీర్రాజు పరామర్శ

ప్రజాశక్తి-కడియం

పితవియోగంతో బాధ పడుతున్న దుళ్ల ఎంపిటిసికట్టుంగ నాగరాజు కుటుంబాన్ని డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు సోమవారం పరామర్శించారు. తొలుత కట్టుంగ పోలీస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నాగరాజు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, గ్రామ సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, ఉప సర్పంచ్ తోకల శ్రీనివాస్, టేకి శ్రీనివాస్, సన్నపు బ్రహ్మానందం, జిలగం గంగాధర్, కంటిపూడి సాయి ఉన్నారు.

ఆచంట ఉమేష్‌కు అంతర్జాతీయ పురస్కారం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

నగరానికి చెందిన ప్రముఖ టిటి ప్లేయర్, పర్వతారోహకుడు ఆచంట ఉమేష్‌కు ఇంటర్నేషనల్ ఐకానిక్ అవార్డ్-2023 ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఉమేష్ హోమ్ శాఖ మంత్రి తానేటి వనిత, ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజాను కలిశారు. వారు ఆయనను అభినందించారు.

ఉమేష్‌ను అభినందిస్తున్న మంత్రి వనిత

గ్రామ వాలంటీర్ పోస్టుల భర్తీ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని ఉండ్రాజవరం-1, దమ్మెన్ను-1, కె.సావరం-2, సూర్యారావుపాలెం-1 గ్రామాల వాలంటీర్ పోస్టుల భర్తీకి సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించినట్టు ఇఒపిఆర్‌డి ముత్యం వీరాస్వామి నాయుడు తెలిపారు. ఖాళీగా ఉన్న ఐదు పోస్టులకు పదిమంది దరఖాస్తు చేసుకున్నట్టు ఆయన తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు రెండు రోజుల్లో నియామక ఉత్తర్వులు జారీ చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-కడియం

మండలంలోని పొట్టిలంక గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ప్రారంభమయ్యింది. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌ను శాప్ డైరెక్టర్ భీమిరెడ్డి నాగేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. యువతకు అనేక రకాల క్రీడా సామాగ్రి కిట్లను ప్రభుత్వం తరపున అందజేస్తున్నామన్నారు. వాటిని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.

పది పరీక్షా కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్థానిక కంటిపూడి రామారావు ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ కె.దినేష్ కుమార్ సోమవారం తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రం వద్ద ఏర్పాట్ల గురించి అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్ కుమార్ కమిషనర్‌కు వివరించారు. ఎండ తీవ్రత దష్ట్యా మంచి నీరు, ఒఆర్ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచాలని కమిషనర్ ఆదేశించారు.

నేరాలు ఘోరాలు

గోపాలపురం సిహెచ్‌సిలో చికిత్స పొందుతున్న చిన్నారులు

కుక్కల దాడిలో పలువురికి గాయాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

వేర్వేరు చోట్ల కుక్కల దాడిలో పలువురికి గాయాలయ్యాయి. బాధితులు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

జగ్గంపేట పిచ్చికుక్క దాడిలో 25 మందికి గాయాలయ్యాయి జగ్గంపేటలోని దేవి సెంటర్లో సోమవారం ఉదయం కాట్రావులపల్లి గ్రామం వైపు నుంచి దేవి సెంటర్ వద్ద కనిపించిన వారిపై దాడిచేసి గాయపరిచింది. గాయపడిన వారు జగ్గంపేట సిహెచ్‌సి ఆసుపత్రికి వెళ్లి ప్రథమ చికిత్స చేయించుకున్నారు. చికిత్స చేయించుకున్న 25 మందికి ప్రథమ చికిత్స చేసి వారిలో పదిమందిని హిమోగ్లోబిన్ యాంటీ రాబిస్ వ్యాక్సిన్ కోసం కాకినాడ జనరల్ ఆసుపత్రికి పంపించినట్లు జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రమేష్ తెలిపారు. కుక్క కాటుకు గురైన వారు క్రమం తప్పకుండా నాలుగుసార్లు యాంటీ రాబిస్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వాడాలన్నారు. జగ్గంపేట సచివాలయ అధికారులు వివరణ కోరగా తాము ఈ ఏడాదిలో పలుసార్లు కుక్కలను పట్టించామని గ్రామంలోని కుక్కలు బెడద తక్కువగా ఉందన్నారు అయితే పక్క గ్రామం వైపు నుంచి కుక్క వచ్చి పలువురిని గాయపరిచినట్లు వచ్చిన సమాచారం మేరకు వెంటనే తమ సిబ్బందితో కుక్కను పట్టించామన్నారు. ముందస్తు జాగ్రత్తగా గ్రామంలోని ఎక్కడ కుక్కలు తిరగకుండా చర్యలు తీసుకుంటామని వై.గణేష్ బాబు తెలిపారు. **గోపాలపురం** కుక్క దాడి చేయడంతో ఏడుగురికి గాయాలు అయ్యాయి. వారిలో ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో గోపాలపురం సిహెచ్‌సిలో చికిత్స పొందుతున్నారు. బాధితులు తెలిపిన వివరాల ఇవి.. తాళ్ళపూడి మండలంలోని అన్నదేవరపేటలో గాంధీ బొమ్మ వీధిలో ఒక కుక్క దాడి చేసి ఏడుగురిని గాయపరిచిందన్నారు. అందులో ముగ్గురు చిన్నారులు తాడేపల్లి అక్షిత గ్రేసీ, కన్న అభివర్ధన్ కుమార్, పోలిమాటి మణికంఠకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం గోపాలపురం సిహెచ్‌సికి తరలించారన్నారు. మిగిలిన వారికి అన్నదేవరపేట పిహెచ్‌సి నందు యాంటీ రాబిస్ వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు. డాక్టర్ చైతన్య రాజు మాట్లాడుతూ కుక్క దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో వైద్య సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని వారిని కొద్ది రోజుల తర్వాత డిశ్చార్జ్ చేస్తామన్నారు. అయితే బాధిత తల్లిదండ్రులు తాడేపల్లి దాసు, పోలిమాటి శ్రీను, కన్న సురేష్ మాట్లాడుతూ గ్రామంలో కుక్కల బెడద ఎక్కువైందని అన్నారు. పంచాయతీ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సంబంధిత పంచాయతీ అధికారులు వెంటనే కుక్కలను పట్టుకుని మాకు, మా పిల్లలకు రక్షణ కల్పించాలన్నారు. కోరారు.

కోడి పందేలపై దాడిలో పలువురి అరెస్ట్

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్లలో కోడిపందేలపై పోలీసులు దాడి చేసి 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.8,640, 5 ద్విచక్ర వాహనాలు,7 సెల్ ఫోన్లు, ఒక పుంజును, రెండు కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. వేరొక దాడిలో పోతినీడి పాలెం గ్రామంలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.3600, 2 కోడిపుంజులు, 2 కోడి కత్తులను స్వాధీన పరుచుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు నల్లజర్ల పోలీసులు తెలిపారు.

మంటలార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

బడుగువానిలంకలో చెత్తకు నిప్పు

మంటలార్పిన అగ్నిమాపక సిబ్బంది

ప్రజాశక్తి - ఆలమూరు

బడుగువానిలంకలో సోమవారం ఘోర అగ్ని ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు.. బివిలంక శివారున గ్రామానికి ఆనుకుని చెత్త ఉంది. దీనికి స్థానికులు నిప్పు పెట్టడం తో అగ్నికీలలు చెలరేగాయి. దీంతో సమాచారం తెలుసుకున్న సర్పంచ్ దూలం వెంకటలక్ష్మి సత్తిబాబు, ఉప సర్పంచ్ పినిపోలు శ్రీనివాస్ తాతాజీ, వైసిపి నేతలు కటారి గంగరాజు, కటారి కుమార్, యువకులు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. వీరు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందజేశారు. రాజమహేంద్రవరం అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను పూర్తిగా అదుపు చేశారు. ఈ ఘటనలో మేకల మందకు సంబంధించిన ఏర్పాటు చేసిన కంచె పూర్తిగా కాలిపోయింది. పలు మేకలకు స్వల్ప గాయాలయ్యాయి.

నేడు జ్యోతి రావు పూలే జయంతి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండల కేంద్రమైన కపిలేశ్వరపురం బస్టాండ్ సెంటర్లో మంగళవారం 9 ఉదయం గంటలకు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించనున్నట్లు బిసి సంఘం నాయకులు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ గ్రామ బిసి సంఘం ఆధ్వర్యంలో పూలే విగ్రహం వద్ద ఈ కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు జె.మల్లికార్జునుడు కోరారు.

బాలిక వైద్య ఖర్చులకు ప్రవీణ్ చక్రవర్తి సాయం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

చికిత్స పొందుతున్న సొమ్మ

కాకినాడ రూరల్ అచ్చంపేట జంక్షన్ వద్ద గల మెడికవర్ హాస్పిటల్లో బోన్ మ్యారో లుకేమియా మూడో స్టాయిలో ఉన్న క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్న శిరీష సొమ్మ కాకినాడ చొల్లంగి సాంఘిక సంక్షేమ హాస్టల్లో 10వ తరగతి చదువుతోంది. తల్లి దండ్రులు పేదవారు కావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం పడుతున్న ఇబ్బందులను గుర్తించిన కాకినాడకు చెందిన ప్రముఖ విద్యావేత్త కేటీప్స్ విద్యాసంస్థల అధినేత ప్రవీణ్ చక్రవర్తి సోమవారం మెడికవర్ యాజమాన్యానికి రూ.25 వేలు బాలిక వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు విద్యార్థిని త్వరగా కోలుకోవాలని అవసరమైతే తాను మళ్లీ తన వంతు సహాయం అందజేస్తానని తెలిపారు.

కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడానికి వచ్చిన టిడిపి మహిళా నాయకులు

కల్తీ మద్యం, బ్లాక్ మార్కెట్ విక్రయాలను అరికట్టాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కల్తీ మద్యం, బ్లాక్ మార్కెట్ విక్రయాలు అరికట్టాలని కాకినాడ మాజీ మేయర్, జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి లీలా ప్రశాంతి, తెలుగు మహిళా నాయకురాలు సోమవారం జిల్లా కలెక్టర్ కృతిక శుక్లాకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో కల్తీ మద్యం అమ్మకాల వల్ల మద్యం సేవించిన చాలామంది తీవ్ర అనారోగ్యాల పాలై మరణిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కల్తీ మద్యం అరికట్టి, బ్లాక్ మార్కెట్లో అమ్మకాలను నియంత్రించి కుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

బదిలీ అయిన కమిషనర్ రమేష్‌ను సత్కరిస్తున్న కార్పొరేషన్ సిబ్బంది

మాజీ కమిషనర్ రమేష్‌కు ఆత్మీయ వీడ్కోలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్‌గా ఇప్పటి వరకు పనిచేసి బదిలీపై వెళుతున్న కె.రమేష్‌కు సోమవారం కార్పొరేషన్ అధికారులు, ఉద్యోగులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ విభాగాధిపతులు,, ఉద్యోగులు కమిషనర్ రమేష్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగ ఎడిసి నాగ నరసింహారావు మాట్లాడుతూ అధికారులు, ఉద్యోగులను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో కమిషనర్ రమేష్ ఎంతో సహకారం అందించారన్నారు. తనకు జరిగిన సత్కారానికి కమిషనర్ రమేష్ ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల సహకారంతో కాకినాడలో సంతృప్తికరమైన సేవలు అందించగలిగానన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకట్రావు, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, డిసిపి హరిదాసు, ఎస్ఈ నాగేశ్వర్రావు, ఆర్వో చిక్కా రమణ, ఏవో శరీఫ్, టిపిఆర్‌ఓ మానే కృష్ణమోహన్, ఆయా విభాగాల సూపరింటెండెంట్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

డిఎలు చెల్లించాలని ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - కాకినాడ

నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తున్న ఎపి జెఎసి నాయకులు

రాష్ట్రంలో ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా ప్రభుత్వ ఉద్యోగులకు 7 డిఎలు బకాయిలు ఉన్న పరిస్థితి దేశ చరిత్రలో ఎక్కడా లేదని కానీ అది ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే కనిపిస్తున్న దుస్థితి ఏర్పడిందని ఎపి జెఎసి అమరావతి కాకినాడ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జెఎసి రాష్ట్ర శాఖ దశలవారీ పోరాటంలో భాగంగా తమకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని, అత్యవసర సమయంలో ఉపయోగం కోసం దాచుకున్న జిపిఎఫ్ సొమ్ములు కూడా సకాలంలో అందక కుటుంబం సభ్యుల అనారోగ్యం పాలైతే మెరుగైన వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో నేడు రాష్ట్రంలోనే ప్రభుత్వ ఉద్యోగులు దుర్భర జీవితం గడపడం దేనికి సంకేతం అని అన్నారు. పిల్లల యుక్త వయస్సు దాటిన వారికి వివాహాలు చేయలేని స్థితిలో ఉన్నారని తెలిపారు. కనీసం తమ పే స్కేల్ గణాంకాలు ఎలా ఉన్నాయో అనే సమాచారం ఇవ్వకపోవడం ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ వైఖరి తెలుస్తోందన్నారు. ఎన్నికల ముందు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సంక్షేమానికి మేలు చేస్తానని చెప్పి నేటికి రూ.22 వేల కోట్ల సొమ్ములు బకాయిలు పెట్టి, వాటిని ఇమ్మని అడిగితే నేరస్తులుగా జమకట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. పలు దఫాలు ప్రభుత్వ ప్రతినిధులతో సమస్య విన్నవించుకున్నా ఫలితం లేకపోవడంతో తిరిగి దశల వారీగా శాంతియుతంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పితాని త్రినాధరావు, శ్రీనివాస్ రావు, దుర్గాప్రసాద్ తదితరులున్నారు.

మాజీ సర్పంచ్‌కు స్థిర నివాసం కల్పించండి

- జనసేన ఆధ్వర్యంలో ఆర్‌డిఒకు వినతి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆర్‌డిఒ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతున్న రామస్వామి

పెద్దాపురం మండలం తూర్పు పాకల గ్రామ మాజీ సర్పంచ్ సురవరపు సుబ్బాయమ్మ వృద్ధాప్యంలో నిలువ నీడ లేక అవస్థలు పడుతున్నందున ఆమెకు స్థలం కేటాయించి ఉచితంగా ఇల్లు కట్టించి ఇవ్వాలని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మల రామస్వామి (బాబు)సోమవారం ఆర్‌డిఒ జె సీతారామారావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 30 ఏళ్ల క్రితం తూర్పు పాకల గ్రామంతో బయటి గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం లేని సమయంలో ఆమె సర్పంచ్‌గా ప్రస్తుతం ఉన్న వంతెన నిర్మాణానికి విశేషంగా కృషి చేశారన్నారు. ఆమె దీనస్థితిని చూసి గ్రామ పెద్దలు గ్రామంలో నగరం కర్రి వదిలేసిన ప్రభుత్వ భవనంలో తల దాచుకునేలా ఏర్పాట్లు చేశారన్నారు. సర్పంచ్‌గా ఆమె చేసిన సేవలను గుర్తించైనా ఆమెకు ప్రభుత్వం ద్వారా స్థలం కేటాయించి ఉచితంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనికి ఆర్‌డిఒ సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తూర్పు పాకల గ్రామ పెద్దలు ఉలవ కాయల బాబీ,పసుపులేటి దుర్గ బాబు,పేరపురెడ్డి వీరబాబు, తోట శ్రీను, ఆకుమళ్ల వీరబాబు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన ఉపాధ్యక్షురాలు సుంకర కృష్ణవేణి, నియోజకవర్గ సమన్వయకర్త ఎం సాయి, వీర మహిళ పెంకె వెంకటలక్ష్మి, త్రిపురగిరి చంద్రముఖి, జనసేన యువత అధ్యక్షులు తుమ్మల లక్ష్మణ్ దివాకర్, మలిరెడ్డి బుచ్చిరాజు, కందులపల్లి సత్య నారాయణ, సమ్మంగి సాయి, జక్కుల అభి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతిన మద్యం షాపులు మూసివేయాలి

ప్రజాశక్తి - పిఠాపురం

తహశీల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న రాష్ట్రవ్యాప్తంగా మద్యం షాపులు మూసివేయాలని మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ, జన విజ్ఞాన వేదిక, దళిత సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (ఎస్ఇబి) అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వివిధ సంఘాలు, దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ గాంధీ జయంతికి మద్యం షాపులు సెలవు దినంగా ప్రకటిస్తుందని అలాగే ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి కూడా సెలవుదినంగా ప్రకటించాలన్నారు. గ్రామ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో మద్యాన్ని నిషేధిస్తానన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎన్ సూర్య నారాయణ, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు వి.సత్యనారాయణ రెడ్డి, ఏలేటి నాని బాబు, వసపర్తి సూర్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ మాల మహా గర్జన రాష్ట్ర అధ్యక్షులు దానం లాజర్ బాబు, కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) జిల్లా కన్వీనర్ కె.సింహాచలం, న్యాయవాది కొంగు నూకరాజు , దళిత బహుజన పార్టీ నాయకులు రాజాల నాగేశ్వరరావు, జెవివి నాయకులు గుర్రాల ప్రసాద తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని ఆర్‌డిఒకు వినతి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం దివిలి గ్రామంలోని సర్వే నంబర్ 9 లో సుమారు 57 సెంట్లు విలువైన ప్రభుత్వ భూమిని కొంతమంది మతం ముసుగులో కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వెంటనే ఈ భూమిని పరిరక్షించాలని కోరుతూ ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొత్తం వెంకట శ్రీనివాసరావు (కోటి) సోమవారం ఆర్డీఒ జె సీతారామారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ భూమి ఎంతో విలువైనదని ఈ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. వెంటనే ఈ భూమి వద్ద ఇది ప్రభుత్వ భూమి అని బోర్డులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై ఆర్‌డిఒ సీతారామారావు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

ఆర్‌డిఒ సీతారామారావుకు సమస్యను వివరిస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప

యానాం వార్తలు

నీటి ఎద్దడి నివారణకు కార్యాచరణ

ప్రజాశక్తి - యానాం

పంప్ హౌస్ పనులను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ అశోక్

వేసవి కాలంలో తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా పటిష్టమైన నివారణ చర్యలు చేపట్టాలని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం నీటి ఎద్దడి నివారణకు చేపట్టవలసిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.యానాం కనకాల పేట శివారులో ఉన్న వాటర్ పంప్ హౌస్‌ను ఆయన పరిశీలించారు. ఈ ఏడాది వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరికలు దృష్టిలో పెట్టుకుని కార్యాచరణ రూపకల్పన చేయాలని అన్నారు. దీనిపై ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ తో మాట్లాడినట్లు తెలిపారు. మంచినీటి చెరువులను ముందస్తుగా నింపాలని, యానాం ప్రజలందరూ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పిడబ్ల్యుడి శాఖకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

విజేతలకు చెక్కును అందిస్తున్న ఆర్ఎ మునుస్వామి

క్విజ్ పోటీల్లో వికలాంగ విద్యార్థులకు ద్వితీయ స్థానం

బెంగళూరుకు సంబంధించిన సేవా ఇన్ యాక్షన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలలో యానాం ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించినట్లు చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులు సన్యాసిశెట్టి సాయి విరాట్, సంగాడి ఏసు రాజులకు ఆర్ ఎ ఓ మునిస్వామి చేతుల మీదుగా సోమవారం చెక్కును అందజేశారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారి రెయ్యి శ్రీనివాస్,చైల్డ్ లైన్ సిబ్బంది తాతారావు,నూకర రత్నం,విజయలక్ష్మి వీరవేణి, షరీఫ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

13న రక్తదాన శిబిరం

ఎంఎల్ఎ అశోక్‌కు ఆహ్వానిస్తున్న నిర్వాహకులు

ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని స్థానిక ఎస్‌టిపిపి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కనకాల రాజు, వడ్డీ ఏడు కొండలు, సబ్బతి లోకేశ్వరావుల ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీ గురువారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్ఎ మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ డిజ్జి గోయల్, ఎస్‌పి రఘునాయకం పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ చేతుల మీదుగా రక్తదాన శిబిరం యొక్క ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరించారు.

భీమేశ్వరాలయంలో 'జయహో జనార్ధన్' చిత్ర యూనిట్ సందడి

ప్రజాశక్తి-రామచంద్రపురం


ఆలయంలో చిత్ర యూనిట్

ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో జయహో జనార్ధన్ చిత్ర యూనిట్ సందడి చేసింది. పానుగంటి ప్రొడక్షన్స్ పై నిర్మిస్తున్న పానుగంటి శరత్ రెడ్డి నిర్మాత స్వీయ దర్శకత్వంలో ఈ సినిమా షూటింగ్ ద్రాక్షారామ పరిసరాలు, కోనసీమ పరిసర ప్రాంతాల్లో రెండో షెడ్యూల్ పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్, నటీనటులు సోమవారం భీమేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ చిత్రంలో హీరోగా విక్రమ్ కృష్ణ, హీరోయిన్ గా రమ్యశ్రీ నటిస్తుండగా, ముఖ్యపాత్రలో చలాకీ చంటి, అదుర్స్ రఘు, ప్రైమ్ మధు, దయానంద్, జబర్దస్త్ రాజమౌళి, బివిఎం శివశంకర్, నెయిల్ రాజు నటిస్తున్నారు.

లయన్స్ విజన్ ఆధ్వర్యంలో నిత్యావసరాలు

ప్రజాశక్తి - కాకినాడరూరల్

నిత్యావసరాలు అందజేస్తున్న దృశ్యం

రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక రోగులకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ లింగమల్లు కృష్ణమూర్తి మాట్లాడుతూ అంతర్జాతీయ లయన్స్ క్లబ్ అన్నార్తులకు ఆహారాన్ని అందించడాన్ని నిర్దేశించుకుందన్నారు. ఆ దిశగా విజన్ క్లబ్ సభ్యులు ప్రతినెలా ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో వందలాది రోగులకు, వారి సహాయకులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ, ప్రతి నెల దీర్ఘకాలిక రోగులకు బియ్యం, నిత్యావసర సరుకులు అందించడం అభినందనీయమన్నారు. అనంతరం క్లబ్ సభ్యులు కృష్ణమూర్తిని ఘనంగా సత్కరించారు. క్లబ్ కార్యదర్శి నాగిరెడ్డి లక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీవాణి, న్యాయవాది యనమల రామం, డాక్టర్ శిరీష, అడబాల రత్న ప్రసాద్, రెలంగి బాపిరాజు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో అన్నదానం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

తమ 25వ పెళ్లిరోజు జరుపుకుంటున్న ప్రత్తిపాడు మండలం వొమ్మంగి గ్రామానికి చెందిన జానకీ మల్లికి నరసింహమూర్తి, అనంతలక్ష్మి దంపతులు ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఎంపిపి గొల్ల క్రాంతి సుధాకర్, తహశీల్దార్ పెండి గోపాలకృష్ణ మాట్లాడుతూ పుట్టినరోజులు, పెళ్లి రోజులు ఇలాంటి రోజుల్లో ఈ విధంగా పేదలకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో జెసిఎస్ ఇన్చార్జ్ రామిశెట్టి చిన్నబాబు, ఏసుగు శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ గొంతెన సురేష్, మండల విద్యాధికారి పవన్ కుమార్ వైద్యులు గీతాపద ఉన్నారు.

ఆర్య వైశ్య సేవా సంఘం ఎన్నిక

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఆర్యవైశ్య సేవా సంఘం నూతన కమిటీ ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. పారిశ్రామిక వేత్త మట్టే శ్రీనుబాబు అధ్యక్షతన సంఘ భవనంలో సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా నూతన కమిటీని ప్రకటించారు. గౌరవాధ్యక్షులుగా తమ్మన శ్రీనివాసరావు, కొత్త రెడ్డయ్య, వేమూరి కృష్ణ,అధ్యక్షులుగా మట్టే శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులుగా మండపల్లి శ్రీనివాస్, బొండాడ సరస్వ, అడ్డేపల్లి చినబాబు, కాపుగంటి కామేశ్వరరావు, కార్యదర్శిగా గ్రంధి గోపాల్, సహాయ కార్యదర్శులుగా వేమూల సతీష్,తాళ్లూరి శ్యామ్,అడ్డేపల్లి రమేష్,జల్లూరి వీర్రాజు,కోశాధికారిగా శ్రీరామ్ ప్రకాష్,ఆడ్డెజాల కమిటీ సభ్యులుగా తాళ్లూరి ప్రసాద్, మండపల్లి భాస్కరరావు, పెసుగొండ వెంకటరావు, తమ్మన సత్యనారాయణలతో పాటు మరో 13 మందిని కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారు.

పెద్దాపురంలో 'మా నమ్మకం నువ్వే జగనన్న'

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలోని పలు వార్డుల్లో ,మండల పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కట్టా రాజుబాబు, ఆకేళ్ల వీరరాఘవ, వాసంశెట్టి గంగ, నీలంశెట్టి అమ్మాజీ, తాటికొండ వెంకటలక్ష్మి, పెంటకోట సత్తిబాబు, పప్పల దుర్గ, యండమూరి విజయలక్ష్మి,తూర్పు పాకల వైసిపి ఇంచార్జ్ పడాల వీర రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు అందజేస్తున్న లయన్స్ క్లబ్ నాయకులు

పలువురికి భోజనాలు అందజేత

ప్రజాశక్తి -తాళ్లరేవు

స్థానిక తాళ్లరేవు లయన్స్ క్లబ్ పేదలకు ఉచితంగా భోజనం అందించే లయన్ కొప్పిశెట్టి లక్ష్మయ్య బ్రహ్మర్షి పథకానికి సోమవారంతో వంద రోజులు పూర్తి చేసుకున్నట్లు తాళ్లరేవు లయన్స్ క్లబ్ అధ్యక్షులు బిల్లకుర్తి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తాళ్లరేవు డిప్యూటీ తహశీల్దార్ ఎం.సూరిబాబు తనయుడు అభిరామ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం పలువురు నిరుపేదలకు భోజనం క్యారేజీలు, పండ్లు అందజేశారు. తాళ్లరేవు ఆసుపత్రిలో బాలింతలకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వంద రోజులుగా సహకరిస్తున్న దాతలకు క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ పోతురాజు, క్లబ్ కార్యదర్శి భగవాన్, దత్తు, సతీష్ రాజు, కొప్పిశెట్టి బాబీ, శ్రీధర్, ఆదినారాయణ, రాయపరాజు, అంది కాశీరాజు, సిహెచ్‌సి వైద్యులు శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

నా తండ్రిగారైన దివ్వి రత్నాలు గారి కుమారుడు దివ్వి నారాయణరావు, రాజమండ్రి కాపురస్తులు దివి. 02-04-2018వ తేదీన రిజిస్ట్రరు స్థిరపు సెటిల్మెంట్ దస్తావేజు నెంబరు 1843 ఆఫ్ 2018 లే-అవుట్ ప్లాట్ నెంబరు 38, చ.గు. 132-50ల, సమీప డోరు నెంబరు 4-80, పాలకొల్లు, ప.గో.జిల్లాలోని నాకు సంక్రమించు చేసిన దానిని దివి. 06-04-2023వ తేదీన ఉదయం సుమారు 11 గం.లకు రాజమహేంద్రవరం పోస్టల్ కాలనీ, నారాయణి శ్రీనివాసం అపార్ట్మెంట్ డోర్ నెం. 79-7-44/11 నుండి ప్రకాష్‌నగర్, రాజమండ్రి రెండు పార్కు వద్ద గల జిరాక్స్ సెంటర్లో కలరు జిరాక్స్ తీసుకుని నిమిత్తం వెళ్తూ నరదు ఒరిజినల్ దస్తావేజు కవరుతో సహా నా వాహనం నుండి పడిపోయినది. ఎవరికైనా దొరికినచో మాకు ఫోనులోగాని నాకు తెలియచేయగలరు లేదా అందచేయగలరు.

దివ్వి అయ్యప్పస్వామి
డో.నెం. 79-7-44/1, నారాయణి శ్రీనివాసం అపార్ట్మెంట్
రాజమండ్రి పోస్టల్ కాలనీ, రాజమండ్రి
10-4-2023 సెల్: 8421768833

పాస్ పుస్తకాలు అందించాలని డిమాండ్

ప్రజాశక్తి-అమలాపురం

ముప్పై ఏళ్లగా సాగు చేసుకుంటున్న అసైన్డ్ రైతులకు వెంటనే పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకెఎంఎస్) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు ఐ సత్తిబాబు డిమాండ్ చేశారు. ఆలమూరు మండలం బడుగువానిలంకలో పేదరైతులు 22 ఎకరాలు సాగు చేసుకుంటున్న రైతులకు ప్రభుత్వ అడంగల్ లో పేర్లు నమోదు చేసి పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో సోమవారం అమలాపురంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్పందనలో కలెక్టర్ హిమాన్షు శుక్లాకు అందించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, రంప జాను, తుళ్లూరు ప్రేమదానందం, ఉండ్రాజవరపు అబ్బులు, బదుగు వెంకట్రావు, బదుగు కోనయ్య రాజు, ఉండ్రాజవరపు చంద్ర రావు, సూర్యారావుతదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సత్యసాయి సేవా సంస్థ

ప్రజాశక్తి -మామిడికుదురు

పేదలకు అండగా సత్యసాయి సేవా సంస్థ నిలుస్తుందని ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.లక్ష్మణరావు అన్నారు. వరద బాధితుల కోసం సంస్థ పెదపట్నం లంకలో 2, పాశర్లపూడిలంకలో 3, నగరంలో ఒకటి మొత్తం 6 గృహాలను ప్రారంభించారు. ఒక్కొక్క గృహ నిర్మాణానికి రూ.రెండు లక్షలు వెచ్చించి చామన్నారు. కార్యక్రమంలో సర్పంచులు సుందర నీడి రాజేష్ కుమార్, కొనుకు ప్రేమ జ్యోతి, తెల్లగా రెడ్డి సూర్యప్రకాశరావు, జిల్లా అధ్యక్షులు అడబాల కొండల బాబు, వై.గోవింద్ రావు, పాల్గొన్నారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి :: అమలాపురం
ఓ.ఎస్.నెం. 20/2022

Between:
Yakkala Sri Lakshmi ....వాది
AND
Suggu Rekha and Others ....ప్రతివాదులు

పేపరు ప్రకటన

డి-3 ప్రతివాది:
Tata Alekya, W/o. Rajesh, D/o. Suggu Kasi Viswanadham, Suggu Plaza, D.No. 2-2-14, Near Subbalamma Temple, Devangula Street, Amalapuram, E.G.Dist.

పై నెంబరు దావాలో ఓ.ఎస్. నెం. 20/2022లో 3వ ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపినను మీకు అందలేదు అందున ఈ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా 3వ ప్రతివాది అయిన మీకు తెలియపరచడమేమనగా వాయిదా ది.19-04-2023వ తేదీన మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని వచ్చి 10.30 గం.లకు ఈ కోర్టు వారి హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలియపరచుకోవలెను. లేనిచో ఎక్స్‌పార్టీ తీర్పు చేయబడును.

వాయిదా తేదీ: 19-04-2023, సమయం: 10:30 గం.లకు
DOMMETI VENKATESWARA RAO
Advocate, Amalapuram.
Cell: 98498 61296

మహారాజశ్రీ రాజమహేంద్రవరం గౌరవనీయులైన 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఎ.యస్. నెం. 265/2018

పోట్లం:
తూలారి వీర్రాజు -అప్పిలెంటు
మరియు
కొత్తపల్లి రాజేకుమార్ -రెస్పాండెంటు

కొత్తపల్లి రాజేకుమార్, (తండ్రి) అబ్బులే సయ్యద్, హిందువు, వయస్సు 36 సం.లు, బాలాజీపేట, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా.

పై అప్పిలెంటు మీపై దాఖలు చేసిన పై అప్పీలు మీ హాజరు నిమిత్తం పై కోర్టులో ది. 25-04-2023వ సం.లకు వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై కోర్టు ఎదుట ది. 25-04-2023వ సం.రం తేది ఉదయం 10.30 గం.లకు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలియచేసుకోగలరు. లేని యెడల పై అప్పీలు మీ పరోక్షమున నిర్ణయించబడును.

యమ్.ఆర్.సత్యసాయి (రాజబాబు)
పిటిషనర్ తరుపు అడ్వకేట్
డోరు నెం. 86-11-11/1
వాడ్రేవునగర్, తిలక్‌రోడ్డు
రాజమహేంద్రవరం